క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో పోలేరమ్మ పొంగళ్లు


పోలేరమ్మ పొంగళ్లలో పాల్గొన్న ఇన్‌చార్జ్ దద్దాల, నేతలు

పామూరు: మండలంలోని నర్రమారెళ్ల గ్రామ పంచాయతీలో గ్రామదేవత పోలేరమ్మ పొంగళ్లు మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పూజల్లో వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, వైస్ ఎంపీపీ ఏసు రత్నం, కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపత్తి ఆదినారాయణ, యూత్ అధ్యక్షుడు వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి, గుంటుపల్లి సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

హెచ్చరిక బోర్డుల ఏర్పాటు


దేవదాయ భూమిలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసిన దృశ్యం

సింగరాయకొండ: మండల కేంద్రంలోని దేవదాయ భూముల్లో మంగళవారం ఒంగోలు దేవదాయ అసిస్టెంట్ కమిషనర్ పానకాలరావు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. పాకల రోడ్డు సెంటర్‌లో, కందుకూరు రోడ్డు సెంటర్‌లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. పాతసింగరాయకొండ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఈఓ పి. కృష్ణవేణి, ఇన్‌స్పెక్టర్ సత్యన్నారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

13 నుంచి శిక్షణ తరగతులు

కొండపి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనైపుణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఈ నెల 13 నుంచి 19వ తేదీ వరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ రామాంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తరగతుల్లో స్వయం ఉపాధి అవకాశాల అవగాహన, వ్యాపార ప్రారంభానికి అవసరమైన నైపుణ్యాలు, ప్రభుత్వ మద్దతు, రుణ సదుపాయాలు, విజయవంతమైన మోడల్స్‌పై అధ్యాయనం వంటి అంశాలపై శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. శిక్షణ తరగతులకు హాజరయ్యే వారు 12వ తేదీ లోగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 8897964505 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

పొగాకు సరాసరి ధర రూ.279.05


వేలం నిర్వహిస్తున్న వేలం నిర్వహణాధికారి సునీల్‌కుమార్

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో మంగళవారం నిర్వహించిన వేలంలో పొగాకు సరాసరి ధర కేజీ రూ.279.05 పలికిందని వేలం నిర్వణాధికారి జి.సునీల్‌కుమార్ తెలిపారు. జువ్విగుంట గ్రామానికి చెందిన రైతులు వేలానికి 27 బేళ్లను వేలానికి తీసుకురాగా అందులో 25 బేళ్లను కొనుగోలు చేసి వివిధ కారణాలతో 2 బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ.280, కనిష్ట ధర రూ.275, సరాసరి రూ.279.05 పలికింది. వేలంలో 8 కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

రాయితీపై పనిముట్లకు దరఖాస్తు చేసుకోవాలి


మాట్లాడుతున్న వ్యవసాయాధికారి ప్రకాష్‌రావు

పీసీపల్లి: రాయితీపై యంత్ర పరికరాలు కావాల్సిన రైతులు గ్రామ పరిధిలో ఉన్న సచివాలయాల్లో దరఖాస్తులు చేసుకోవాలని వ్యవసాయాధికారి ప్రకాష్‌రావు అన్నారు. మండలంలోని చిన్నవరిమడుగులో గ్రామసభ, సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీలో సాగు చేసిన పంటల రైతులపై నమోదయ్యాయా లేదా ప్రతి ఒక్కరూ రైతు సేవా కేంద్రం వద్దకు వెళ్లి తెలుసుకోవాలన్నారు. ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే గ్రామ వ్యవసాయ సహాయకులకు తెలియజేస్తే సరిచేస్తారన్నారు. ఏఈఓ పుల్లయ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు విజయ్, రైతులు పాల్గొన్నారు.

ఆరోగ్యానికి పరీక్షే...!

- ప్రత్యేక ప్రణాళికతో పదిలమైన ఫలితాలు..
- పరీక్షల నేపథ్యంలో విద్యార్థులపై ఒత్తిడి..
- ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం
- నిద్ర, పౌష్టికాహారానికి ప్రాధాన్యం ముఖ్యం

కనిగిరిరూరల్:

ఏడాది శ్రమ.. ఫలితానికి పరీక్షలే ప్రామాణికం. అందుకే పరీక్షలు సమీపించే కొద్దీ.. విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పదో తరగతి పరీక్షలపై ప్రత్యేక దృష్టి సారిస్తారు. పరీక్షలంటే కొందరు విద్యార్థులకు భయం.. ఆందోళన చెందుతుంటారు. విద్యార్థులు అధికశాతం సమయం చదవడం, పౌష్టికాహారం తీసుకోకపోవడం, నిద్రపోకుండా చదవడం వల్ల మానసిక వత్తిడికి గురువుతుంటారు. పరీక్షలంటే సాధారణమని, సామాజికమని చెబుతూ వైద్యులు విద్యార్థుల్లో మనోధైర్యాన్ని నింపుతున్నారు.

ఒత్తిడిని అధిగమించాలి..

విద్యార్థి దశలో పరీక్షలకు ఎంతో ప్రాధాన్యం ఉంటుంది. ఏడాది పాటు చదివిన విద్యార్థులు చివరి మూడు గంటలు జరిగే పరీక్షల్లో తమ ప్రతిభ చూపాలి. రాసిన పరీక్షల్లో వచ్చిన మార్కులు ఆధారంగానే తదుపరి చదువులు ఆధారపడి ఉంటాయి. ఈ నెల 17 నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పరీక్షల నేపథ్యంలో విద్యార్థులు విపరీతమైన ఒత్తిడికి గురవుతారు. బాగా చదివి ఉన్నత ర్యాంకులు సాధించాలని కొందరు, ఎలాగైనా పాస్ కావాలని వెనుకబడిన విద్యార్థులు..మంచి మార్కులు వస్తే నచ్చిన కాలేజీల్లో చేరవచ్చని మరికొందరు తపన పడుతూ..పోటీ పడుతూ ఆరోగ్యంపై శ్రద్ధను వీడి రాత్రి పగళ్లు చదువుపై దృష్టి సారిస్తారు. ఆ ప్రభావం ఆరోగ్యంపై చూపుతోంది. పదో తరగతిలో మార్కుల సంగతి కంటే విద్యార్థుల ఆరోగ్యానికి ఇదో పెద్ద పరీక్ష సమయంగా మారింది.


ప్రత్యేక స్టడీ తరగతుల్లో పది విద్యార్థులు

ఆరోగ్య, ఆహార జాగ్రత్తలు పాటించాలి



పరీక్ష సమయంలో విద్యార్థుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు దృష్టి సారించాలి. ఆహారపు అలవాట్లలో జాగ్రత్తలు తీసుకోవాలి. ఆయిల్, మసాలా, ఫ్రై పదార్థాలను ఎక్కువగా తీసుకోరాదు. పోషక విలువలున్న ఆహారాన్ని తీసుకోవాలి. ఎక్కువ సేపు మేలు కోకుండా.. నిద్ర సమయాన్ని పాటించాలి. పరీక్ష సమయంలో ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలి. నీళ్లు ఎక్కువగా తీసుకోవాలి. పోషకాహారాన్ని సమపాళ్లల్లో తీసుకోవాలి.

– డాక్టర్ సృజన, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ కనిగిరి

ఒత్తిడికి గురికావద్దు:



పదో తరగతి పరీక్షలకు విద్యార్థులు ఒత్తిడికి గురి కాకుండా రాయాలి. సబ్జెక్టు పరీక్షలకు మధ్య సెలవు ఉంది. ఇది విద్యార్థులకు ఎంతో ఉపయోగం. ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. ప్రతి పాఠశాలలో వందశాతం ఉత్తీర్ణత ఫలితాలు సాధించేలా చర్యలు తీసుకుంటున్నాం. వెనుకబడిన విద్యార్థులపై పట్ల ప్రత్యేక దృష్టి సారించాం. నూతన విద్యా విధానంలో పరీక్షల సంఖ్య, విద్యార్థులపై భారం తగ్గుతుంది.

– ఆర్ శ్రీనివాసరావు, ఎంఈఓ, పీసీపల్లి

నియోజకవర్గంలోని పరీక్ష కేంద్రాలు, విద్యార్థుల వివరాలు

పట్టణం/ మండలం	పరీక్ష కేంద్రం	విద్యార్థుల సంఖ్య
కనిగిరి	జీహెచ్‌ఎస్	200
కనిగిరి	జెడ్పీహెచ్‌ఎస్ గరల్స్	168
కనిగిరి	ఎస్టీ జోసఫ్ ఇంగ్లిష్ మీడియం	160
కనిగిరి	జెడ్పీహెచ్ ఎస్ చింతల పాలెం	180
కనిగిరి	శ్రీ చైతన్య ఇంగ్లిష్ మీడియం	144
కనిగిరి	ఏపీ ఎంఎస్	144
కనిగిరి	బ్రదర్స్ హైస్కూల్	72
కనిగిరి	జీజేసీ కనిగిరి	72
కనిగిరి	జెడ్పీహెచ్‌ఎస్ కంచర్లవారిపల్లి (ఎ)	150
కనిగిరి	జెడ్పీహెచ్‌ఎస్ కంచర్లవారిపల్లి(బీ)	150
హెచ్‌ఎం పాడు	జెడ్పీ హెచ్‌ఎస్ హెచ్‌ఎంపాడు(ఎ)	150
హెచ్‌ఎం పాడు	జెడ్పీ హెచ్‌ఎస్ హెచ్‌ఎం పాడు(బీ)	150
పామూరు	జెడ్పీ హెచ్‌ఎస్ బొట్ల గూడురు	140
పామూరు	జీహెచ్‌ఎస్ పామూరు	100
పామూరు	ఇటీఎస్ డిగ్రీ కాలేజీ	160
పామూరు	వీవేకా హెచ్‌ఎస్ (బీ)	190
పామూరు	శ్రీ చైతన్య	160
వెలిగండ్ల	జెడ్పీహెచ్‌ఎస్ (ఏ)	210
వెలిగండ్ల	జెడ్పీహెచ్‌ఎస్ (బీ)	200
సీఎస్‌పురం	జెడ్పీహెచ్‌ఎస్	210
సీఎస్‌పురం	రత్నం జూనియర్ కాలేజీ	140
పీసీపల్లి	జెడ్పీహెచ్‌ఎస్ (ఏ)	140
పీసీపల్లి	జెడ్పీహెచ్‌ఎస్‌పీసీపల్లి(బీ)	140
పీసీపల్లి	ప్రభుత్వ జూనియర్ కాలేజీ	100

ప్రణాళికతో ఉత్తమ ఫలితాలు..

పదో తరగతి పరీక్షలకు ఇప్పటికే హాల్ టిక్కెట్లు జారీ అయ్యాయి. ప్రతి రోజు సబ్జెక్టులపై గ్రాండ్ టెస్టులు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ప్రీ పబ్లిక్ పరీక్షలు పూర్తయ్యాయి. పరీక్షల సమయంలో విద్యార్థుల చదువుతో పాటు యోగా చేయాలని, ఆహారపు అలవాట్లలో జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. ప్రత్యేక ప్రణాళికతో విద్యార్థులు ముందుకు సాగితే ఆనందంగా పరీక్ష రాయవచ్చు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో 24 పరీక్షా కేంద్రాల్లో 3,486 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు.

‘యువత పోరు’ విజయవంతం చేయండి


పామూరులో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు


పీసీపల్లిలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు

పామూరు: విద్యాదీవెన, వసతిదీవెన బకాయిలు చెల్లించకుండా కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును నిరసిస్తూ, తక్షణం బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఒంగోలు కలెక్టరేట్ వద్ద తలపెట్టిన ‘యువత పోరు ’ విజయవంతం చేయాలని వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం యువత పోరు వాల్‌పోస్టర్‌ను స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫీజు బకాయిలు, వసతిదీవెన బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై వత్తిడి తెచ్చి ఫీజులు వసూలు చేస్తున్నాయన్నారు. ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు దాటినా ఇంత వరకు నిరుద్యోగ భృతి చెల్లించకుండా కాలయాపన చేస్తోందని మండిపడ్డారు. కార్యక్రమంలో కోఆప్షన్ నాయబ్‌రసూల్, కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయబాస్కర్‌రెడ్డి, జె.గోవిందయ్య, నియోజకవర్గ మైనారిటీసెల్ అధ్యక్షుడు షేక్.గయాజ్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీరాం శ్రీను, ఇర్రి కృష్ణారెడ్డి, ఎంఏటీ నాయబ్‌రసూల్, బారా షరీఫ్, ఎలికా అచ్చయ్య, టి.అంజనేయులు, ఎస్.రమణయ్య, సూరిపోగు మాల్యాద్రి, రసూల్‌ఖాన్, బి.వెంకటేశ్వర్లు, సాల్మన్, తిరుపాలు, మన్నం మాధవ తదితరులు పాల్గొన్నారు.

హనుమంతునిపాడు: ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ నేడు ఒంగోలులో జరిగే యువత పోరు కార్యక్రమానికి భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని పార్టీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద యువత పోరు కార్యక్రమ వాల్ పోస్టర్‌ను ఆవలిష్కరించారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు దాసరిపల్లి, సర్పంచ్ భవనం కృష్ణారెడ్డి, సర్పంచ్ సంఘ మండల అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేశపోగు గురుప్రసాదు, ఎంపీటీసీలు సూరిశెట్టి నారాయణస్వామి, రుద్రపాటి రాజు, సర్పంచ్‌లు కత్తిరాజారావు, కలుకూరి చిన్న, బూత్ కమిటీ కన్వీనర్ కస్తాల బాలాజీ, కొటికల లింగపూజ ఇతర నేతలు పాల్గొన్నారు.

పీసీపల్లి: ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి, విద్యా దీవెన బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఒంగోలులో బుధవారం తలపెట్టిన యువత పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పార్టీ మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి కోరారు. స్థానిక పార్టీ కార్యాలయంలో కార్యక్రమ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఓకేరెడ్డి, ఎర్రంరెడ్డి మోహన్‌రెడ్డి, సేవాదళ్ అధ్యక్షుడు మూల రాజశేఖర్‌రెడ్డి, సర్పంచులు నరేంద్ర చౌదరి, పరిమి వెంకటరావు, వెంకట్ రెడ్డి, రమణారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కోన నరసింహారావు, వేమూరి సుబ్బారావు, నాగయ్య యాదవ్, మేకల మాల్యాద్రి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌పురం(పామూరు): కూటమి ప్రభుత్వం విద్యార్థులకు విద్యాదీవెన, వసతిదీవెన బకాయిలు చెల్లించకుండా అనుసరిస్తున్న తీరును నిరసిస్తూ బుధవారం ఒంగోలు కలెక్టర్‌రేట్ వద్ద తలపెట్టిన ‘యువత పోరు’ జయప్రదం చేయాలని వైఎస్సార్ సీపీ టీయూసీ జిల్లా అధ్యక్షుడు మితికాల గురవయ్య కోరారు. ఈ మేరకు స్థానిక పార్టీ కార్యాలయంలో కార్యక్రమ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. పార్టీ నాయకులు బైరెడ్డి తిరుపతి రెడ్డి, బొట్లా చిరంజీవి, యూత్ నాయకులు మేకల బాలుయాదవ్, బీసీసెల్ నాయకులు బత్తుల దేవరాజు, రాగసాని పుల్లయ్య, పులిమి ఆదినారాయణ పాల్గొన్నారు.


సీఎస్‌పురంలో వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరిస్తున్న నేతలు

కనిగిరిరూరల్: వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో బుధవారం జరిగే యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. యువత పోరు కార్యక్రమంలో మండలంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, పార్టీ వివిధ విభాగాల అనుబంధ సంఘ అధ్యక్షులు, విద్యార్థులు, తల్లి దండ్రులు, నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.

వెలిగండ్ల(కనిగిరిరూరల్): యువత పోరు కార్యక్రమాన్ని వాల్‌పోస్టర్‌ను వైఎస్సార్ సీపీ నేతలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీల సంఘం అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు గజ్జల తిరుపతిరెడ్డి, సర్పంచ్‌లు తాతపుడి సురేష్, పొల్లా సుబ్రహ్మణ్యం, ఎలికా రమణయ్య, బొబ్బా వెంకటరెడ్డి, వెంకట రామయ్య, సోమయ్య, మోహన్‌రెడ్డి, గజ్జల నాగిరెడ్డి, బాలస్వామి, కమల్ వలి పాల్గొన్నారు.


వాల్‌పోస్టర్ ఆవిష్కరణలో వెలిగండ్ల నేతలు


హెచ్‌ఎంపాడులో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు

నేడు వైఎస్సార్ సీపీ ఆవిర్భావ వేడుకలు

కనిగిరిరూరల్: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు కనిగిరి ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ తెలిపారు. ఉదయం 8.30 గంటలకు జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్, దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి నివాళి కార్యక్రమాలు జరుగుతాయన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ వివిధ విభాగాల, అనుబంధ సంఘాల నాయకులు, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, చైర్మన్‌లు, కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ శ్రేణులు అందరూ తప్పక హాజరు కావాలని పిలుపునిచ్చారు.

పామూరు: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం ఉదయం 8 గంటలకు స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ, కేక్ కటింగ్ మొదలైన కార్యక్రమాలు ఉంటాయన్నారు. కార్యక్రమానికి ఎంపీపీ, జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్‌లు, వైఎస్సార్ సీపీ అన్ని విభాగాల అధ్యక్ష, కార్యదర్శులు, కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.

ఆదిమూలపు సురేష్‌కు సన్మానం


డాక్టర్ ఆదిమూలపును గజమాలతో సత్కరిస్తున్న డాక్టర్ అశోక్‌కుమార్‌రెడ్డి

సింగరాయకొండ: వైఎస్సార్‌సీపీ పీఏసీ సభ్యుడు, నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను పార్టీ క్యాంపు కార్యాలయంలో మంగళవారం పార్టీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి గజమాలతో ఘనంగా తస్కరించారు. డాక్టర్ అశోక్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ తనకు పార్టీ పదవి రావటానికి సహకరించిన పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, పార్టీ ఒంగోలు పార్లమెంట్ ఇన్‌చార్జి చెవిరెడ్డి భాస్కరరెడ్డి, రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి, పార్టీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు వై ఈశ్వర్ ప్రసాద్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

రైతులు మెళకువలు పాటించాలి


కంది నూర్పిడిలో రైతులకు సూచనలిస్తున్న ఏఓ రాధ

పామూరు: కందిపైరు నూర్పిడిలో రైతులు మెళకువలు పాటించాలని వ్యవసాయాధికారి కె.రాధ అన్నారు. మండలంలోని లక్ష్మీనరసాపురం, ఇనిమెర్లలో మంగళవారం పొలంపిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా కందిపైరు నూర్పిడిపై రైతులకు సూచనలు చేశారు. రబీలో పైరుకు సంబంధించి ఆర్‌ఎస్‌కేలో పంట సాగురైతుల జాబితాలు ప్రదర్శించారు. రబీలో రైతులు తాము సాగుచేసుకున్న పంటల నమోదు వివరాలు నమోదు ఆయ్యాయా లేదా అని ఆర్‌ఎస్‌కేలలో ప్రదర్శిస్తున్న జాబితాల్లో సరిచూసుకోవాలని ఏఓ బి.సంపత్‌కుమార్ అన్నారు. సీఎస్‌పురంతోపాటు మండలంలోని బోయమడుగులలో జాబితాలు ప్రదర్శించారు. బైరెడ్డి తిరుపతిరెడ్డి, బొట్లా చిరంజీవి, ఏఈఓ శ్రీనివాసులు, రామశారద, రైతులు పాల్గొన్నారు.

అదనంగా పనిదినాలు కల్పించాలి


ఉపాధి కూలీతో మాట్లాడుతున్న కార్మిక సంఘం నేతలు

హనుమంతునిపాడు: ఉపాధి హామీ పథకంలో వంద రోజుల పని దినాలు పూర్తి చేసుకున్న కూలీలకు అదనంగా పనిదినాలు కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని మాజీపురం పంచాయతీలో ఉపాధి పనులు చేస్తున్న కూలీ వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూలీలకు రావాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలన్నారు. ఈ నెల 12న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని కరపత్రాలు పంపిణీ చేశారు.

రైతులకు కూరగాయల విత్తనాల పంపిణీ


కూరగాయల కిట్లు పంపిణీ చేసిన దృశ్యం

సింగరాయకొండ: మండలంలోని పాకలలో మంగళవారం కందుకూరు కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త జి.ప్రసాద్‌బాబు, గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ బి.నిహారిక ఆధ్వర్యంలో రైతులకు కూరగాయల విత్తనాలు పంపిణీ చేశారు. డాక్టర్ ప్రసాద్‌బాబు మాట్లాడుతూ పాకల గ్రామాన్ని న్యూట్రిస్మార్ట్ గ్రామంగా తయారు చేస్తున్నామని, ఇందుకోసం ఎస్టీ కులానికి చెందిన రైతులకు కూరగాయల విత్తనాల కిట్లను పంపిణీ చేసినట్లు ఆయన వివరించారు. ఐసీఆర్‌పీ రామసుబ్బమ్మ, సురేష్, మౌనిక పాల్గొన్నారు.

మాజీ పీపీ యర్రంరెడ్డి నాగిరెడ్డికి పితృవియోగం


యర్రంరెడ్డి చెన్నారెడ్డి(ఫైల్)

కనిగిరిరూరల్: హైకోర్టు మాజీ రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్, హైకోర్టు బార్ కౌన్సిల్ మెంబర్ యర్రం రెడ్డి నాగిరెడ్డికి పితృవియోగం కల్గింది. నాగిరెడ్డి తండ్రి విశ్రాంత హెచ్‌ఎం యర్రంరెడ్డి చెన్నారెడ్డి(90) మంగళవారం మృతి చెందారు. చెన్నారెడ్డి ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్‌గా పనిచేశారు. ఉపాధ్యాయ నేతగా సింగరాజు రామకృష్ణయ్య, మాజీ ఎమ్మెల్సీ డి రామిరెడ్డి, దివంగత మాజీ ఎంపీ, సీపీఐ జాతీయ నేత గుజ్జుల యల్ల మందారెడ్డిలతో కలిసి పనిచేశారు. స్థానిక పవిత్ర కళ్యాణ మండపం వీధిలో ఉన్న చెన్నారెడ్డి భౌతికకాయాన్ని పలువురు ప్రముఖులు, నాయకులు సందర్శించి నివాళులర్పించారు. చెన్నారెడ్డి అంత్యక్రియలు బుధవారం ఉదయం 10 గంటలకు కనిగిరిలోనే జరుగుతాయని కుటుంబసభ్యులు తెలిపారు.

మాలకొండారెడ్డి మృతికి సంతాపం

పీసీపల్లి: వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు బద్దెల మాలకొండారెడ్డి (85)అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఆయన కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బెంగళూరులోని ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నారు. మాలకొండారెడ్డి మరణానికి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ, రెడ్డి కార్పొరేషన్ మాజీ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ గోపవరపు బొరారెడ్డి, ఎంపీపీ అత్యాల జెపన్య, జెడ్పీటీసీ లక్ష్మీకాంతం ఓకే రెడ్డి, ఎంపీటీసీలు మూల నారాయణరెడ్డి స్వప్నకుమారి, భూమిరెడ్డి కొండారెడ్డి, పోలు జయరాంరెడ్డి, మూల్ రాజశేఖర్ రెడ్డి, అంజిరెడ్డి, దత్తాత్రేయరెడ్డి, నరాల కొండారెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.